# నమ్మలేని నిజం

రచన :
శ్రీ అడపా చిదానంద్ శ్రీ

ఎండ నిప్పులు చెఱుగుతోంది, రోహిణీకార్తె మరింత విజృంభిస్తోంది. అప్పుడప్పుడే భోజనాలు పూర్తిచేసిన వాళ్ళు నెత్తిన రుమాళ్ళు వేసుకుని టెంట్స్ చేరుకుంటున్నారు.

మేము ఆరుగురం...మొదటి బ్యాచ్‌లోనే భోంచేసి తిరిగొచ్చేశాం. అలాంటప్పుడు పిచ్చాపాటీ మాట్లాడుకోవడం మా మిలెట్రీ వాళ్ళకి మామూలే! ఎవ్వరూ నేర్పని విద్య మరి!! అయితే ఈ దినం...మా మూర్తి... చిన్న ఆర్డినెన్సులాంటిది పాస్ చేశాడు.

'నేనో తమాషా అయిన చిన్న కథ చెప్తాను.. మరి మీరు విని తీరవలసిందే!'

ఎప్పుడు కథ చెప్దామన్నా వాడిదే ధోరణిలో వుంటాడు,

పగలంతా వెన్ను విరిగే చాకిరీ చేస్తామేమో...కాస్త కూస్త విశ్రాంతి దొరికిందంటే చాలు ... వాడిచేత కథ చెప్పించుకోవడం మాకు బలే సరదా విషయం.

ఆ సరదాని పురస్కరించుకుని.. ...మా టెంట్లో వున్న ఆరుగురు ... వాడికి దగ్గరగా చేరాం.

సిగరెట్ కాస్త పీల్చి ... తాపీగా మొదలెట్టాడు మా మూర్తి,

'ఎవ్వరూ మద్యలో మాట్లాడి మూడ్ పాడు చెయ్యరని ఆశించవచ్చా?' అంటూ అందర్నీ ఓసారి చూసి...అందుకున్నాడు.

'ఈ కథలోని వ్యక్తి ఎఱ్ఱగా బుర్రగా వుంటాడు. సురద్రూపిగా నిశ్చయించుకోవచ్చు. వయస్సు మాత్రం నలభై దాటుతుంది. ఎవరైనా సరే అతన్ని ... గౌరవనీయుడైన పెద్దమనిషిగా గుర్తించవచ్చు'

అది ఒక మహా పట్నంలో ... చిన్న భ్యాకరీ. అందులోంచి హడావిడిగా బయటకు వస్తున్నాడా వ్యక్తి. ఆ పట్నంలో మనిషి, జీవంపోసిన యంత్రాలు...మనిషినే భ్రమింగడానికి తాపత్రయ పడేటట్లు అవుపిస్తున్నాయ్!

'రంయ్...మంటూ దూసుకు వచ్చిందో జీప్. అందున్న నలుగురు పోలీసు ఉద్యోగుల్లోనూ...యిద్దరు కానిస్టేబుల్స్ దిగి...సరాసరి అతని దగ్గరకే వెళ్ళి పట్టుకున్నారు' తాపీగా తలవంచుకుని వస్తున్న ఆగంతకుడు ఈ హటాత్పరిణామానికి ఉలిక్కిపడ్డాడు. చటుక్కున తలయెత్తి ... 'ఏమిటిదంతా?' అన్నాడు...విదిలించుకుని అదోలా చూశాడు.

అతని వాలకంచూసి...ఆ పోలీసు...... మర్యాదగా జరిగిందేమిటో వివరించాడు.

'మీరీ దుకాణంలో ఏదో దొంగిలిస్తుండగా...బ్యాకరీ మానేజర్ మమ్మల్ని పిలిచారు' అన్నాడు.

అతను స్థాణువే అయ్యాడు.

అంతలో బ్యాకరీ యజమాని కూడా అక్కడికి వచ్చి కేకలు వెయ్యసాగాడు.

'పెద్దమనుషులు కూడా యిల్లాంటి చేస్తే

ఎట్లా?' అంటూ! ఆ వ్యక్తి ఏమీ అనలేక పోయాడు. అతన్ని చూస్తే దొంగతనంచేసిన వాడిలా లేడు. మరి యజమాని అన్ని ఋజువులూ చూపించి....అతన్ని అప్పజెప్పాక... పోలీసులకువారి విధి నిర్వర్తించవలసివచ్చింది.

పోలీసులతోపాటు అతనూ జీపు ఎక్కాడు, చక్రాలు నాలుగూ దూసుకు పోతూంటే... అతని మనసులో ఆలోచనాశక్తి ... గట్లు త్రెంచుకుని గల్లంతుచేస్తోంది! ఏమీ తోచకుండా వుంది. ఈ సంగతి తన కొడుకులకూ భార్యకూ తెలిస్తే ఏమయినా వుందా? తన ఫ్రెండ్స్ అంతా తన నే విధంగా ట్రీట్ చేస్తారు?

నిజంగా తనెంతపని చేశాడు?? చేయాలనే చేశాడా తను? కాదు ... ఏంతమాత్రమూ కాదు. అదెందుకో యాంత్రికంగా ఆ పని జరిగిపోయింది,

తన తగ్గర డబ్బు లేక...ఆ పదార్థాలపై మమకారమా? లేక ఆసక్తిని చంపుకోలేక... ఆ పని చెయ్యడమా? ఎందుకో చిలిపిగా.... ఓ ఆరు చాక్లెట్లు...తియ్యాలనిపించింది. ఈ మాత్రానికేపోలీసులూ రాద్ధాంతమూ ఏమిటి?

నిజంగా అతనికి మతిపోయినంత పనైంది, తనుచేసినపని హేయమనిపించింది.

ఏదోజంక్షన్‌లో జీపు ఆగిపోయింది.అతను ఈ లోకంలోని కొచ్చి చూస్తే...ఎదురుగా ట్రాఫిక్‌లైటు ఎఱ్ఱగా వెలిగి తెలిగి...చటుక్కున ఆరిపోయి ... పచ్చలైటు వెలిగింది! నవ్వుకున్నాడు అతను.

జీపు కదిలింది.

ఆ లైటు ఒక మానవాతీతశక్తి లాంటిది. రెడ్‌లైటు చూపిస్తే ఆగిపోవాలి, ఎదురు తిరిగితే వినాశమే!

అతనికేదో బాల్యస్మృతులు ... గొలుసు కట్టులా కదలాడ సాగినై! మనో ఫలకం వింతగా వెల్గింది. అంటూ అతని మనసులోని విషయం...'మూర్తి' చెప్పేయ సాగాడు.

చిన్నప్పటి తన అలవాటు పర్యవసానం యింతవరకూ వస్తుందని తను ఊహించలేక పోయాడు. చిన్న చిన్న దొంగతనాలు తన స్వప్రయోజనం కోసం చెయ్యలేదు. తన తండ్రికి పెద్ద వుద్యోగమే వుండేది. తను కాన్వెంట్‌లో చదువుతూ... స్నేహితులతో కలసి ఈ వ్యసనానికి పునాది వేశాడు.

అందరూ కలసి షాపింగ్‌కు వెళ్ళడం ... ఎవరూ కనిపెట్టకుండా చూసి...పింగ్‌పాంగ్ బాలో...రంగుపెన్సిలో...ఏదో ఒకటి తస్కరించడం, ఆఖర్న...'నేనిది కొట్టేయ గల్గేనంటే...నేలిది కొట్టేశా!' అని గెంతుకోవడమూ...అదో సరదా అయిన హాబీలా తయారయింది. హాబీయేమిటి ... అదో ఫాషనై కూర్చుంది.

అలా ఏదో ఒహటి కొట్టేసిన్నాడు...తన కేమిటో అందరిలోనూ గొప్పగా వుండేది.

'ఈవేళ నేనీ పెన్ కొట్టేశాను'...అంటే 'జొన్రా...ఈదినం నీ అదృష్టం పండింది... మాకెవ్వరికీ దమ్ములేకపోయింది' అని వాళ్ళంటూంటే తనకెంతో గర్వంగా వుండేది, అందరనీ ఓ ఆరిందాలా చూసేవాడు.

కాలం గడుస్తున్న కొద్దీ ఆ హాబీ బాగా

అలవడిపోంది, రోజూ సిటీలోనికి వెళ్ళి తీర వలసిన అగత్యం ఏర్పడిపోయింది. అదేమిటో దైవనిర్ణయం తనకు తెలీదుగానీ.... తనెప్పుడూ పట్టుబడి వుండలేదు, అప్పుడే తనను పట్టుకుని తగిన శాస్త్రి చేసివుంటే ... యిప్పుడిలా అయేదికాదు. ఇది యిలా పరిణమిస్తుందని తను నిజంగా ఊహించలేక పోయాడు. ఎంత ధారుణం??

...సరే!...అతన్ని బోను ఎక్కించారండీ!' సిగరెట్ ఫఫ్ కొట్టి మళ్ళీ అందుకున్నాడు...

కేసు ఏమిటో చూసిన జడ్జికి...ఏమిచేయటానికీ పాలుపోవటంలేదు, పెద్ద పెద్ద ఘరానా హంతకుల సమస్యల్ని తెలుసుకుని తగిన శిక్షలు విధించిన తన మేధస్సు ఆ సమయంలో మొండి కెత్తినట్లయింది.

ఆలోచించి ఆలోచించి చివరికో నిర్ణయానికి వచ్చాడు న్యాయాధికారి.

ధోషినే అడిగాడు.


'నీ కేంశిక్ష విధించ మంటావు?'

అతను జడ్జి ప్రశ్నవిని...విషాదంగా నవ్వాడు. జీపులో గుర్తుకొచ్చిన గతాన్ని నెమరు వేసుకున్నాడు.

తను చేసింది మాత్రం చట్టరీత్యా నేరం ఎందుకు కాకూడదు? చట్టరీత్యా నేరమయిన పక్షంలో జడ్జి తనపై...ఆ భారం ఎందుకు మోపాడు? కాకపోతే తను చేసింది పొరపాటు లోనికి వస్తుందా? ఎలా వస్తుంది? యిది జాగ్రదావస్థలోనే చేసిన పనాయె!!

ఏమయినా తననిప్పుడు శిక్షించడం ఉత్తమం. చిన్నప్పుడు అలవాటయిన ఈవ్యసనం

మీ వ్యవసాయాభివృద్ధికి...!




Manufacturing 3/4 H.P. — 3 Phase Motors 960. 1450 & 2890 R.P.M. 2 H.P. to 20 H.P., —2 Phase Monoblock Sets. 1/2 H.P. to 2 H.P. — Single Phase Motors.

Dealers:—M/s. SIVARAJ ELECTRICALS, No. 53, Linghi Chetty Steet, Madras-1

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s Vijai, Agencies Giriraj Lane, Bank Steet, Hyderabad-1

Agents for Cuddappah, Dt;—

M/S. V.S. REDDY & Co.,
4/189, Dr. Ayyaswami Pillai St,,
CUDDAPPH (A.P.)

పుడకలతోగానిపోదు. కాని యిప్పుడే నివారించుకోనడం అత్యుత్తమం. ఇది దుర్వ్యసనం ఆసలు వ్యసనాలనీ యిలా ప్రారంభమైనవే. ఆరంభంలో వదిలించుకోకపోతే తరవాత చాలా కష్టం.

అప్పుడతనికి 'టాల్ స్టాయి' సృష్టించిన 'సామ్వి సెర్జియస్' గుర్తుకొచ్చాడు. సన్యాసం పుచ్చుకుని తపస్సులో లీనమయిన ఆ స్వామి ... ఓసారి ... విచిత్ర పరిస్థితులలో ఓ ...

అందాల రాశిని ఎదుర్కొనవలసి వస్తుంది. తను కామానికి దాసుడినౌతానేమోననే భయంవలన...తన చేతి వ్రేలిని...గొడ్డలితో నరుక్కొని...ఆ బాధ ఓర్చుకుంటూనే ఆమెను సమీపిస్తాడు. ఆఖరికి ఆమె అంధ నేత్రాన్నే తెరిపిస్తాడు.

అలాంటి త్యాగమే తనూ చేయాలి... అని ఓ అభిప్రాయాన్ని ఏర్పరచుకున్నాడు.

తనను తనే శిక్షించుకోవాలి. అప్పుడుగాని ఈ వ్యసనం రూపు మాసిపోదు. ఈ వ్యసనాన్ని ఛేదించాలంటే తన్ను తనే శిక్షించుకోవాలి. నిజంగా తను శిక్షార్హుడే! చేసిన నేరం...అందరికీ చిన్నదిగా అగపడినా... 'జ్ఞాన నేత్రం'తో అవలోకిస్తే...యిది పెద్ద నేరంలోనికే వస్తుంది.

ఓ నిశ్చయానికొచ్చినవాడల్లా...తలయెత్తి ...నిదానంగా జడ్జివైపు చూస్తూ...వినయంగా ...'ఆరుకి ఆరు! ఆరు చాక్లెట్లకూ ఆరు నెలలు! చాక్లెట్‌కో నెల! అన్నాడు.

జడ్జి మనసులోనే ప్రసన్నుడయాడు. అతను మొదట్లో కేసు కొట్టేదామనుకున్నాడు. కాని యేదో ఆధ్యాత్మిక ధోరణిలో ఆలోచించి... ఏదో ఆదర్శాన్ని అవలోకించి...'సరే! నీ ఇష్ట ప్రకారం...ఆరు నెలలు' అని ఊరుకున్నాడు.

మూర్తి కథ ముగించి ... అందరివైపూ చూశాడు.

'మూర్తీ! నువ్వెంత కల్పించి చెప్పినా... అది చిన్నతరహా భావంలా అగపడుతోంది' అన్నాడు రఘు.

'కల్పనకాదు రఘూ!...నగ్న సత్యం! జరిగిందే చెప్పాను. 'సిగరెట్ అందరికీ ఆఫర్ చేశాడు. మళ్ళీ అన్నాడు...' అసలు నిజాలెప్పుడూ ... నమ్మడానికి స్పష్టంగానే వుంటాయి. ఇకపోతే ... యిది చిన్నతరహా భావమన్నావు. 'స్థూలదృష్టితో చూస్తే... నేను నీతో తప్పకుండా ఏకీభవిస్తాను.

(జూన్ 4. ఆంధ్రపత్రిక డైలీలోని చిన్న వార్త ఆధారం.)

---

## పునర్జన్మ

ఎడారిలాంటి నా జివితంలో
వొయాసిస్సు వెలిసింది
వాడిపోయిన జీవితలతపై
పన్నీటిజల్లు కురిసింది.
ఎండిపోయిన గుండెల చెలిమి
వలపు నీళ్ళతో నిండింది.
పెనుచీకటి క్రమ్మిన బ్రతుకుబాటలో
వెలుగుల వెన్నెలవెల్లి విరిసింది.
ఘోరమైన వనం లాంటి మనం
వసంత కాంతులు వెదజల్లింది,
ఆరిపోయిన ఆశాజ్యోతి
వినూత్న తేజం విరజిమ్మింది.
నిదురించిన నా హృదయ విపంచి
మధుర ధ్వనుల తామ్రోగింది.
ఆమె నా జీవితంలో ప్రవేశించింది
• నాకు పునర్జన్మను ప్రసాదించింది.

—వై. వి. రమణ.